జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 29-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8





4

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

# నిఘా పక్కా..



**నల్గొండ, జూన్ 28 :**
ఖరీఫ్ సాగు ప్రారంభమైంది. ఎల్‌నినో ప్రభావంతో రైతులు సాగుపై ఆందోళనగా ఉన్నప్పటికీ వర్షాలు పడతాయనే ఆశతో నల్గొండ జిల్లాలో విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటున్నారు. ఇప్పటికే రైతులు జిల్లాలో పంటలు వేసేందుకు దుక్కులు సిద్ధం చేసుకున్నారు. బోరు బావుల వద్ద నీటి వసతిని దృష్టిలో పెట్టుకొని నారుమడి సిద్ధం చేసుకుంటున్నారు. రైతులకు అవసరమయ్యే ఎరువులను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకునే దిశగా ఏర్పాటు చేసింది.

విత్తనాలు, ఎరువులు పక్కదారి పట్టకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎరువుల విక్రయాలు, వినియోగంపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. వానకాలం పంటల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువుల పంపిణీ పర్యవేక్షించే విధంగా కేంద్ర ప్రభుత్వం ధరిత్రి మాతా బచావో అభియాన్(నిగ్రానీ) పేరుతో మూడంచెల కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కమిటీలు ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టడం, బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు వెళ్లకుండా నియంత్రించడం, భూసారాన్ని రక్షించడం వంటి చర్యలు చేపడుతాయి. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పని చేస్తుంది. ఇందులో జిల్లా ఎస్పీ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సహకార శాఖ అధికారులు ఉంటారు. డివిజన్ స్థాయి కమిటీలో ఆర్డీవో, డివిజనల్ వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పనిచేస్తుంది. కీలకంగా గ్రామస్థాయిలోనే కమిటీ పర్యవేక్షణ ఎక్కువగా ఉంటుంది.



### అక్రమ అరెస్టులతో
## ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సీఎం సభను పురస్కరించుకొని నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రధాన..

మిగతా 6లో...

### కార్పొరేట్ కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా
### సామాన్యులకు చలానాలు కార్పొరేట్‌కు
# మినహాయింపా..

**విశాల్ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం**






**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పట్టణంలోని విశాల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంవల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు...

మిగతా 3లో...

## రెండు చుక్కలు ప్రతి చిన్నారి భవిష్యత్తుకు సంపూర్ణ రక్షణ



**నార్కట్ పల్లి, జూన్ 28 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పోలియో దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వడ్డగోని రామలింగం, జిల్లా మహేష్, మాజీ ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి బిక్షపతి, మంద ఉమా గిరి, బషీర్, బోడ శంకర్, మాదాసు నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమయం సందర్భం అవసరం లేదు అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి




**నార్కట్ పల్లి, జూన్ 28 ( ప్రజా జ్యోతి):** మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు స్థాపించిన మనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిత్యం నిరుపేదలకు, మరియు బాటసారిలకు వందమందికి ఆకలి తీరుస్తున్నందుకు, రెండవసారి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ భయ్యా అనిల్ కుమార్ తెలిపారు. వారి తల్లిదండ్రులు భయ్యా వెంకటయ్య, అలివేలు స్నేహితులు కలిసి మనంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విక్రమాచారి, గుంటూరు ఈశ్వరరావు, పాల శివ పాల్గొన్నారు.

## గుడిపల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

### చిన్నారులకు చుక్కలు వేసిన సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**గుడిపల్లి మండలం , జూన్ 28 (సాక్ష్యం):** గుడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియోకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ శ్రీ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక , మాజీ వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరిత నరసింహ , వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, కత్తుల రమేష్, హెల్త్ అసిస్టెంట్ గోవింద్ , బివల్ ఓ అలివేలు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 16లక్షల సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు కల్పించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్





**భువనగిరి,రూరల్ జూన్ 28:** (ప్రజాజ్యోతి)భువనగిరి మండలం లోని తాజ్ పూర్,సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో,ఘనంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పునః ప్రారంభ వేడుకలు,16లక్షల రూ, స్వంత ఖర్చులతో పాఠశాలను పునరుద్ధరించి రాష్ట్ర,స్థాయిలో ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ జిల్లా,మండల స్థాయి అధికా రులు,ప్రముఖ నాయకుల చేతుల మీదుగా పాఠశా లలో,పలు సాంకేతిక విభాగాల ప్రారంభోత్సవం గ్రామంలో పండుగ,వాతావరణం,జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అతిరథ మహారథులు భువనగిరి మండలం లోని తాజ్ పూర్ లోగ్రామ సర్పంచ్ ఆధ్వ ర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పునః ప్రారంభ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వారి స్వంత ఖర్చులతో,దాదాపు,16లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాల కు దీటుగా కంప్యూటర్ ల్యాబ్, ఎల్ ఈ డి డిజిటల్ క్లాస్ స్క్రీన్ లు,వైఫై సీసీ కెమెరా లు అధునాతన టాయిలెట్లు, ఆర్ ఓ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లు,మొక్కలు నాటించడం అందమైన గ్రీనరీ ఏర్పాటు క్రీడా సామాగ్రి, తరగతి గదులలో విద్యా విజ్ఞాన చిత్రపటాలు, సమావేశ వేదిక ఏర్పాటు, నూతన నాణ్యమైన ఫర్నిచర్, విశాలమైన వంటగది రూపకల్పన,ఆటో సౌకర్యం, అదనపు వాలంటీర్ ను నియమించడం,తదితర ఎన్నో అత్యున్నత ప్రమాణాలతో పునరుద్ధరించి విద్యార్థుల సంఖ్య ఎంతో గణనీయంగా పెంచడం జరిగింది.వాటికి సంబం దించిన ప్రారంభోత్సవ వేడుక ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జడ్పీ,సీఈఓ శోభారాణి జిల్లా విద్య అధికారి భిక్షపతి సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్ విద్యాధికారి రంగరాజన్ ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,ఏ ఏ పీసీ,చైర్మన్ వైస్ చైర్మన్,గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు,మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు మీద తదితరులు పాల్గొన్నారు.



## సర్ సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

**-బి ఎల్ ఓ,లకు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి దిశా నిర్దేశం**





**భువనగిరి రూరల్ జూన్ 28,(ప్రజాజ్యోతి):** భువనగిరి మండలం లోని బిఎన్, తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,గ్రామంలో జరుగుతున్న సర్ సమగ్ర ఓటర్ల,జాబితా సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని పరిశీలించి,బి ఎల్ ఓ లు రావుల అర్చన,దంతూరి ఇందిర లకు తగిన సూచనలు,సలహాలు ఇస్తూ అత్యంత బాధ్యతాయుతంగా సర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని,ఎట్టి పరిస్థితుల్లో ఎవరి ఓటు హక్కు మిస్ కాకుండా చూడాలని,అర్హులైన యువతి,యువకులకు నూతన ఓటు హక్కును కల్పించాలని కోరారు.గ్రామ ప్రజలు కూడా ఎలాంటి గందరగోళానికి గురికాకుండా మీకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారంలను ను బి ఎల్ ఓ ల సహకారంతో జాగ్రత్తగానింపి మీయొక్క బూత్ బి ఎల్ ఓ లకు అందజేయాలని కోరారు. భవిష్యత్తులో మీరు ఓటు హక్కు వినియోగించుకోవా లంటే కచ్చితంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొ నాలని అన్నారు. బి ఎల్ ఓ అడిగిన,వివరాలు పత్రాలు చూపించి మీ ఓటు హక్కును నిర్ధారించుకోవలని గ్రామ ప్రజలను కోరారు.

## ఆరోగ్యకరమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి

**-సి జి ఎమ్ నాగ మల్లేశ్వరరావు**



**పాలకవీడు, జూన్ 28(ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా , పాలకవీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం నందు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో శిబిరాన్ని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ సవరం నాగ మల్లేశ్వర రావ్ ఫ్యాక్టరీ ఓహెచ్ సి హాస్పిటల్ నందు స్థానిక ఆశా వర్కర్ వనజాక్షితో కలిసి ప్రారంభించారు. ఇట్టి వైద్య శిబిరం లో వయసు రీత్యా అర్హత కలిగిన చిన్న పిల్లలకు (5సంవత్సరాల లోపు పిల్లలకు) పోలియో చుక్కలు వేశారు., ఈ సందర్భంగా వారు పల్స్ పోలియో కార్యక్రమం ను కొనియాడుతూ ప్రతి తల్లి తండ్రులు తమ చిన్న పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయిస్తూ ఆరోగ్యవంతమైన భావి తరాలను దేశ అభివృద్ధిలో భాగంగా చేయటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, ప్రభుత్వం యొక్క నిర్మాణాత్మక ఆచరణను కొనియాడారు. ఇట్టి కార్య క్రమంలో స్థానిక తల్లి తండ్రులు తమ పిల్లలని తీసుకు వచ్చి కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.

## చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం



**ఆత్మకూర్,ఎం జూన్ 28 (ప్రజా జ్యోతి ):**
ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీఎూ) డాక్టర్ మనోహర్,ఆత్మకూర్ వైద్య అధికారి డాక్టర్ పావని, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, జిల్లా ఫార్మసిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ వార్డు సభ్యులు మచ్చ గిరి అనిల్ తదితరులు, పాల్గొన్నారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

## పాలకవీడు మండలంలో 93 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి



**పాలకవీడ, జూన్ 28(ప్రజా జ్యోతి ):**
పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పలకవీడు మండల పరిధిలోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.మండలంలో మొత్తం 1542 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉండగా, వారిలో 1439 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 93 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు నేరేడుచెర్ల వైద్యాధికారి పున్న నాగిని తెలిపారు.ఇంకా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు రేపు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు సహకరించాలని, 5 సంవత్సరాల లోపు ఏ ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**- చిన్నారులకు చుక్కలు వేసిన చైర్మన్ చింతల చంద్రారెడ్డి**



**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి):**మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి తల్లిదండ్రులు తమ ఐదు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం చేయకుండా పిల్లలను పోలియో బారి నుండి రక్షించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన కోరారు.గతంలో టీకాలు వేయించినప్పటికీ పిల్లల భవిష్యత్తు కోసం అదనపు రక్షణగా ఈ రెండు చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు,కౌన్సిలర్ సలహాదారులు చిట్టి ప్రోలు కరుణాసాగర్,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్, ఏఎన్ఎం స్వాతి,నాగరాజు,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలోనూ క్రీడా ఉత్సాహం అభినందనీయం

**-విశ్రాంత ఉద్యోగుల స్ఫూర్తితో యువత ప్రగతి పథంలో సాగాలి**

**-కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్-ఘనంగా జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా, సాంస్కృతిక పోటీలు**





**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ కొనియాడారు. ఆదివారం కోదాడలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కళా పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా, విశ్రాంత ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో, చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి దండ శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ,బాలేమియా, హాజీ నాయక్, జగిని శశీభయ్య తదితరులు పాల్గొన్నారు.





## కార్పొరేట్ కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా

# సామాన్యులకు చలానాలు కార్పొరేట్‌కు మినహాయింపా

**విశాల్ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం**






**కోదాడ టౌన్, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.పట్టణంలోని విశాల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంవల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, షాపింగ్ మాల్ యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్‌కు కనీస సౌకర్యం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు పట్టణంలో చిన్న షాపుల వద్ద ఒక్కటి లేదా రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, విశాల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసీ చూడనట్లువ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో “చట్టం అందరికీ సమానమా.. లేక కార్పొరేట్ సంస్థలకు వేర్వేరు నిబంధనలా.” అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు- షాపింగ్ మాల్‌కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా- వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారు- చిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా-ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరుఅధికారులు స్పందించాల్సిందే.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మాల్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని, తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి.పట్టణంలో షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ నిబంధనలుతప్పనిసరిగాపాటించాలని లేనట్లయితేకఠిన చర్యలుతీసుకొనిఉన్నట్లుతెలిపారు.వాహనదారులకు అంతరాయం కలగకుండా మాల్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

# అర్హులైన పిల్లలందరికీ పల్స్ పోలియో ద్వారా వ్యాక్సిన్ అందించడమే లక్ష్యం

**- డాక్టర్ ఫిరోజ్ అనంతగిరి**





**అనంతగిరి జూన్ 28 (ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి పరిధిలో పల్స్ పోలియో సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వ్యాప్తంగా ఉన్న గ్రామంలో 23 పల్స్ పోలియో బూత్ లు పెట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మన మండలంలో 2501(సుమారు 95%) పిల్లలకు బూత్ లలో, 2 రూటు వెహికల్స్ మరియు మొబైల్ టీం ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. మిగిలిన పిల్లలకు రేపు ఎల్లుండి వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ ఫిరోజ్ తెలిపారు. ఈ పోలియో చుక్కల ద్వారా పోలియో మహమ్మారిని నివారించవచ్చు అని తెలిపారు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ హోలీ యాక్షన్ చేయించి పోలియో నిర్మూలన భారతదేశంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ చంద్రశేఖర్ రాజు పిహెచ్ఎన్ శ్రీలక్ష్మి , రూట్ సూపర్వైజర్లు యా తాకుల మధుబాబు, రమేష్, శాంతకుమారి, ఉమాదేవి, కరుణ, ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలను పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**-సర్పంచి దున్నా**



**నడిగూడెం, జూన్28, ప్రజా జ్యోతి:** పోలియో రహిత సమాజం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. ఆదివారం నడిగూడెం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం,ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలను వేయించాలని తల్లిదండ్రులను కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం వైద్య శాఖ ఆధ్వర్యంలో పోలియో రహిత సమాజ నిర్మాణం కొరకు నిర్వహిస్తున్న మహా ఉద్యమంలో చిన్నారుల ఆరోగ్యం కొరకు జరుగుతున్న పోరులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనిషా ప్రదీప్, బాణాల సతీష్ కుమార్, కాసాని శైలజ సతీష్,గుండు మహేంద్ర ప్రసాద్, షేక్ నాజియా రియాజ్, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, ఏఎన్ఎం సుజాత,ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మీ, సునీత,శ్రీలక్ష్మి అంగన్వాడీ టీచర్లు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు-పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన గుడిపాటి**



**తుంగతుర్తి, జూన్ 28,(ప్రజా జ్యోతి):** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లెపాక సాయిబాబాతో కలిసి ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలా ముఖ్యమన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, హెచ్ఈఓ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, లాకావత్ యాదగిరి, ఏఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు సునీత, శోభ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**హాలియా,జూన్28(ప్రజాజ్యోతి) :** నల్లగొండలో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ ముగిసిన అనంతరం ఒక ఆసక్తికరమైన మర్యాదపూర్వక భేటీ చోటుచేసుకుంది.హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.సభ విజయవంతం అయినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన సీఎంతో క్లుప్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రారెడ్డిని ఆత్మీయంగా పలకరించి హాలియా పట్టణ ప్రగతికి తమ స్ఫూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.స్థానిక నాయకులు, ముఖ్య అనుచరుల సమక్షంలో జరిగిన ఈ భేటీ ఇప్పుడు నియోజకవర్గ రాజకీయ వర్గాలలో ఆసక్తికర చర్చకు దారితీసింది.

# చదివిన బడినే ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దిన హెడ్మాస్టర్ దామెర



**తుంగతుర్తి,జూన్28, (ప్రజాజ్యోతి):** తానుబాల్యంలోచదువుకున్నపాఠశాలలోనేనేడు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ మార్కులు సాధిస్తున్న జిల్లా పరిషత్ తిరుమలగిరి పాఠశాల నేడు పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. ఈ పాఠశాల నేర్పిన పాఠాలను అదే పాఠశాలలో అమలు చేస్తూ జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఒక ఉత్తమమైన పాఠశాలగా తీర్చిదిద్దే ప్రయత్నంలో సక్సెస్ అవుతున్నారు. పాఠశాలలో హెడ్మాస్టర్ గా విధులు 2023 నుండి ఈనాటి వరకు పాఠశాలలోని అనేక సమస్యలను అధ్యయనం చేసి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ మౌలిక వసతులను కల్పిస్తూనే విద్యార్థుల యొక్క విద్య నాణ్యతను పెంచుతూ ఒక ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటర్ స్థాయికి ఎదగడానికి అడుగులు వేస్తూ ముందుకు పోతున్నారు, ముఖ్యంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పైన దృష్టి పెట్టడం వల్ల విద్యార్థులకి నేడు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడం జరిగినది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ పెద్ద మీటింగ్ హాల్ బడి మొత్తానికి అద్భుతమైన రంగులు కాంపౌండ్ వాల్ అన్ని తరగతి గదుల్లో ఫ్యాన్లు లైట్లు విద్యార్థులకు అనుగుణమైనటువంటి ప్లే గ్రౌండ్ లైబ్రరీ లేబరేటరీ ఇవన్నీటిని అధునాతనం చేసి విద్యార్థులకు అవసరమైన విధంగా కీర్తి దిద్దారు.విద్యార్థుల సంఖ్య ఈనాడు 414 చేరుకుంది జిల్లాలో అన్ని రకాల వసతులు కలిగిన పాఠశాలగా డిజిటల్ ల్యాబ్స్ డిజిటల్ క్లాస్ రూములు కంప్యూటర్ ల్యాబ్ సిసి కెమెరాలు అన్నీ పూర్వ విద్యార్థులు మరియు ప్రముఖుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినది. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని సమ్మర్ లో తిరిగి ప్రతి పేరెంట్ ని కలవడం మంచి ఫలితాలు రావటం వల్ల తిరుమలగిరి మండలంలో మరియు పక్కలో ఉన్న ప్రాంతాల్లో తిరుమలగిరి బడి పైన ఒక నమ్మకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది గత విద్యా సంవత్సరం 549 మార్కులు సాధించి మండలంలో ఒక స్థాయిని పొందిన మనం ఈ విద్యా సంవత్సరం 581 మార్కులు సాధించి జిల్లా రెండవ స్థానం నిలిచినట్టు తెలిపారు.

# ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి

**- గ్రామ సర్పంచ్ ల పిలుపు- గ్రామాల్లో ఉత్సాహంగా పల్స్ పోలియో**





**తుంగతుర్తి, జూన్ 28,(ప్రజా జ్యోతి):** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ... పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోలియో రహిత భారతదేశం సాధించేందుకు ఇది కీలకమైన అడుగు అని తెలిపారు. ఒక్క చుక్కతో పిల్లల భవిష్యత్తు సురక్షితమవుతుందని తల్లిదండ్రులందరూ గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా ఎం.ఎల్.హెచ్.పీ లు, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు చుక్కల కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**-సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**



**భువనగిరి,రూరల్ జూన్ 28( ప్రజాజ్యోతి):**
పల్స్ పోలియో దినోత్సవం లో భాగంగా,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం,వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినతాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష,శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయిం చిపోలియో ను నిర్మూలించాలని అన్నారు. అదే విధంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా అంగవైకల్యం రాకుండ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ కార్యకర్త బింగి అరుణ అంగన్వాడీ వరిగంటి ఊర్మిళ,సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్ ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ,బొమ్మారపు రామక్రిష్ణ బొమ్మారపు,లక్ష్మి బాలరాజు షేక్ అహ్మద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పిలుపుల వేళ విషాదం

**- ప్రమాదంలో మిర్యాలగూడ వ్యక్తి దుర్మరణం**

**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి):**
వివాహ ఆహ్వాన పత్రికలు పంచుతూ అందరిని శుభకార్యానికి ఆహ్వానించాలన్న ఆ కుటుంబ సంకల్పం అంతలోనే జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీరని శోకసంద్రంలో మునిగిపోయింది.మిర్యాలగూడ పట్టణానికి చెందిన నల్ల సుధీర్(46) ఆదివారం మధ్యాహ్నం తన మోటార్ సైకిల్ పై పెళ్లి పత్రికలు పంపిణీ చేయడానికి మిర్యాలగూడ నుండి హాలియా వైపు బయలుదేరారు. అయితే మార్గమధ్యలో అలీనగర్ సమీపానికి చేరుకోవాలి ఆయన ప్రయాణిస్తున్న బైక్ ప్రమాదానికి గురైంది.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తి సుధీర్ మొబైల్ ఫోన్ నుండి ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఈ ఘోర వార్త విన్న కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన సుధీర్ణులు ఓ ట్రాలీ ఆటోలో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు అప్పటికే ఆయన మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు.ఈ విషాద ఘటనపై మృతుడి బంధువు నల్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హాలియా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ప్రమాదం సుధీర్ తనకు తానుగా బైక్ పై నుంచి క్రింద పడడం వల్ల జరిగిందా లేక ఏదైనా గుర్తుతెలండి వాహనం ఢీకొట్టడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుబాటులో ఉన్న సిసి కెమెరా దృశ్యాలు సాక్షుల వాంగ్మూలాలు సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నామని త్వరలోనే వాస్తవాలను వెలికి తీసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లిన వ్యక్తి ఇలా అనంత లోకాలకు తరలిపోవడంతో మృతిని కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.



# పేదోడి ఇంటికలను సొంతం చేసి గృహప్రవేశం చేయించిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి

**-సమాజంలో సేవా భావం ఇంకా సజీవంగానే ఉందని నిరూపించిన గార్లపాటి మహేష్ రెడ్డి**





**నడిగూడెం, జూన్28, ప్రజా జ్యోతి:**
ఉండటానికి ఇల్లు లేక, ఆ దంపతులు పడుతున్న నరకయాతన చూచి సొంతింటి కలను నెరవర్చాలనే దృఢ సంకల్పంతో నడుం బిగించి ఆ దంపతులకు సొంటి కలను నెరవేర్చిన మానవతా దృక్పది, సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి. మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నివాసముంటున్న సిద్దయ్య కుటుంబం ఉండటానికి ఇల్లు లేక, వృద్ధాప్య సమయంలో ఇబ్బందులు పడుతున్న ఆ దంపతులకు తన సొంత ఖర్చులతో ఇంటిని నిర్మించి ఆదివారం రోజు ఆ కలను నెరవేర్చి గృహప్రవేశం జరిపించిన మానవతా వాది గార్లపాటి మహేష్ రెడ్డి. మహేష్ రెడ్డి నిర్మించిన ఆ ఇంటిని గ్రామం మొత్తం అభినందించారు.సొంతింటి కలని నెరవేర్చిన ఆ దంపతులు అతనికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రోజు అట్టహాసంగా జరిగిన గృహప్రవేశానికి గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మతో కలసి గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామస్తులు రామిరెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయ్, మహేష్, జానీ, నయీమ్, గోపి ఉపేంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టం ముందు అందరూ సమానులే, ప్రతి వ్యక్తి జీవించే హక్కు ఆర్టికల్ 21 భారత రాజ్యాంగం కల్పించింది

**-బక్కివెంకటయ్య తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్**

**మఠంపల్లి జూన్ 28 (ప్రజాజ్యోతి) :**
చట్టం ముందు అందరూ సమానులేనని కుల మత వర్గ భేదాలు రాజ్యాంగంలో లేవని ప్రతి వ్యక్తికి జీవించే హక్కు ఆర్టికల్ 21 భారత రాజ్యాంగం కల్పించిందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి



వెంకటయ్య అన్నారు.ఆదివారం మట్టంపల్లి గ్రామంలో దళిత వాడ సందర్శించి ఇటీవల బీసీ వర్గాల నుండి దాడికి గురైన దళిత కుటుంబాలను పరామర్శించి దళితులకు మనోధైర్యాన్ని కల్పించారు.మే నెల ఒకటో తారీఖున మట్టంపల్లి గ్రామంలో దళితులపై బిసి వర్గానికి చెందిన కొంతమంది యువకులు దళిత వర్గానికి చెందిన తుపాకుల మహేష్ మరియు కొంతమంది దళిత యువకులపై దాడి చేసి గాయపరిచినారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన తుపాకుల మహేష్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సంఘటనపై పోలీసు యంత్రాంగం తుపాకుల మహేష్ పై దాడి చేసి విపరీతంగా కొట్టి తీవ్రంగా గాయపరిచిన వారి పైన బిఎన్ఎస్ యాక్ట్109/307 నమోదు చేయాలని ఆదేశించారు.ఈ గ్రామంలో గతంలో కూడా కొంతమంది యువకులు దళిత యువకుల మీద దాడి చేస్తే పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందని అందువల్లనే మరొకసారి ఇలాంటి సంఘటనలు జరుగుచున్నయని అన్నారు.గ్రామాలలో ఇరు వర్గాల ఘర్షణలు దాడులు జరిగినప్పుడు పోలీస్ యంత్రాంగం సరియైన రీతిలో విచారించి వెంటనే కేసు కేసులు నమోదు చేయాలని అన్నారు.దళితుల మీద దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారి పైన బి.ఎన్.ఎస్ 109 కేసు నమోదు చేయకుండా బాధితుల పైన బి.ఎన్.ఎస్ 109 కేసు పెట్టడం ఏంటని పోలీసు వారిని ప్రశ్నించారు.బాధిత దళితుల మీద చేసిన బి.ఎన్.ఎస్ 109 సెక్షన్ ను వెంటనే తీసివేయాలని దళితులను తీవ్రంగా గాపరిచి కొట్టిన వారిపై బిఎన్ఎస్ 109 సెక్షన్ ను నమోదు చేయాలని అన్నారు.ప్రతి నెల నాలుగో వారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పౌర దినోత్సవం జరపాలని అలాగే మట్టంపల్లి మండల కేంద్రంలో శాంతియుత వాతావరణం తీసుకురావడానికి అన్ని వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి చట్టాల గురించి వివరించి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించాలని రెవెన్యూ డివిజన్ ఆఫీసర్లు తహశీల్దార్లకు డిఎస్పీ కి సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టి కమిషన్ మెంబర్స్ జిల్లా శంకర్,రాంబాబు నాయక్, ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ తల్లమల్ల హసేన్,రాష్ట్ర కార్యదర్శి చిప్పలపల్లి చిరంజీవి,సూర్యాపేట జిల్లా కార్యదర్శి నాగరాజు రత్నావత్,న్యాయవాది నగేష్ నాయక్,దళిత సంఘ నాయకులు ఇరుగు నారయ్య,ఇరుగు పిచ్చయ్య, దేవపంగు ప్రసాద్,పోతబత్తిని శ్రీనివాస్, ఏసుమల్ల రాములు,ఈసం రాములు, ఆర్డీవో, డిఎస్పి, డిఎస్ డబ్ల్యూ, డిటి డబ్ల్యూ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణె ధ్యేయం

**- కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు**



**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి):**
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ఆదివారం పోలీయో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో భాగంగా 0 నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.గతంలో టీకాలు వేయించినప్పటికీ పిల్లల భవిష్యత్తు కోసం అదనపు రక్షణగా ఈ రెండు చుక్కలు ఎంతో అవసరమని ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను సంపూర్ణంగా రక్షించుకోవడానికి తల్లిదండ్రులంతా బాధ్యతగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కళా,అంగన్వాడి టీచర్ నర్మద,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు

# వేయించాలి సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్

**మఠంపల్లి జూన్ 28 (ప్రజాజ్యోతి):** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోతు నాగార్జున, ప్రజా



జ్యోతి రిపోర్టర్ మాలోతు రవీందర్ నాయక్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సీఎం సభను పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియా పట్టణంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు విస్తృతంగా ముందస్తు అక్రమ అరెస్టులకు దిగారు.అధికార పక్షం అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరంటూ ఈ సందర్భంగా అరెస్టయిన నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,పగడోజు సైదాచారి, బొడ్డుపల్లి మురళి,పిల్లి వెంకట్ యాదవ్,మాల మహానాడు నాయకులు లకుమాల లింగయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,స్వేరో రాష్ట్ర కన్వీనర్ అనుముల సురేష్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి




పర్యటనను అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతోనే పోలీసులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గమని అరెస్టయిన ప్రతిపక్ష ప్రజాసంఘాల నేతలు మండిపడ్డారు.

# 'సర్' అంటే భయమెందుకు?

### మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఈసీని విమర్శించడం విడ్డూరం: కిషన్ రెడ్డి




**హైదరాబాద్, జూన్ 28**

'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంటే మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు భయపడుతున్నాయి. ఆ పార్టీలు ఎన్నికల సంఘంపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నాయి?' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని, బయట రాష్ట్రాల ఉద్యోగులను తీసుకురాలేదని, అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల సంఘంపై విమర్శలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. పాతబస్తీలో అనేక దొంగ ఓట్లు ఉన్నాయని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు, రోహింగ్యాలు హైదరాబాద్‌లోని కొన్ని బస్తీల్లో నివసిస్తున్నారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. దొంగ ఓట్ల నిర్మూలనకు ఎస్ఐఆర్ సరైన మార్గమని చెప్పారు. ఈ దేశ పౌరుడు కాని ఏ వ్యక్తీ ఓటర్ల జాబితాలో ఉండకూడదన్నారు. దేశం కోసం, హైదరాబాద్ రక్షణ కోసం సర్‌లో పాల్గొనాలని, బీజేపీ కార్యకర్తలు ఒక్క ఇల్లు కూడా వదలకుండా తిరగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటును హైదరాబాద్‌కు మార్చుకుంటే రేషన్ కార్డు, పెన్షన్ పోతాయని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఓటు హక్కుకు సంక్షేమ పథకాలతో సంబంధం లేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రం గత పన్నెండేళ్లలో తెలంగాణ కోసం లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పులు చేస్తూ తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలకు సున్నం కూడా వేయలేని పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ రాజకీయాలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్‌ను, తెలంగాణను రక్షించాలంటే మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కయిందని, ఒక మేయర్ పదవి మజ్లిసకు, ఒక మేయర్ పదవి కాంగ్రెస్‌కు అనే రాజకీయాలను ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను మజ్లిస్ చేతుల్లో పడనివ్వకుండా కాపాడుకోవాలన్నారు. హైదరాబాద్‌లో పోలీసు అధికారుల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదని, దారుస్సలాం నుంచి నిర్ణయాలు వస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### అయిదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో తప్పని సరి





**నూతనకల్ ..జూన్.. 28 (ప్రజా జ్యోతి):**మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నడిచింది.. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు తెలిపారు.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని వివిధ గ్రామాల సర్పంచ్ లు కోరారు.. మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఏఎన్ఎం భిక్షమమ్మ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్స్ పోలియో ప్రతి చిన్నారికి రక్షణ కవచమని పేర్కొన్నారు.. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని వివరించారు.. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రెండు చుక్కల పోలియో మందు వేయించడం ద్వారా పిల్లలకు ఆరోగ్య రక్షణ లభిస్తుందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చేపడుతున్నట్టు చేపడుతున్నారని, అయిదేళ్లలోపు చిన్నారులు అందరికి తప్పన సరిగా రెండు చుక్కలు వేయించాలని కోరారు.. ఆదివారంతోపాటు సోమవారం, మంగళవారం మూడు రోజులు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నడుస్తుందని తెలిపారు.. అందరి సహకారం తోనే పోలియోరహిత సమాజం సాధ్యపడుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ు

# పోలియో చుక్కలు వేయించి

### మీ పిల్లలను ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయండి

### సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి



**భువనగిరి రూరల్ జూన్ 28(ప్రజాజ్యోతి):** భువనగిరి మండలం లోని బిఎన్ తిమ్మాపురం,గ్రామంలో మన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,పోలియో కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి,మీ పిల్లల భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్య రాకుండ ఉండేందుకు కృషి చేయాలని, పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం మైమునబెగం,ఆశ కార్యకర్తలు కుసుమ వనజ,నకిరేకంటి హైమవతి,మాజీ ఎంపిటిసి ఉడుత ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,వార్డు సభ్యులు ఉడుత మణికంత,గ్రామస్థులు పాల్గొన్నారు.